క్లుప్తంగా

శేషవాహనంపై ఊరేగింపు

గంభీరావుపేట: మండలకేంద్రంలోని సీతా రామస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామివారిని శేషవాహనంపై పురవీధుల్లో ఊరేగించారు. మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఆలయంలో హోమం, బలిహరణం వంటి కార్యక్రమాలు నిర్వహించారు.

'ఎల్లమ్మ సిద్ధోగానికి రండి'



మిరాల శ్రీనివాస్‌ను ఆహ్వానిస్తున్న నాయకులు

తంగళ్లపల్లి: మండలంలోని గోపాలరావుపల్లెలో ఈనెల 23న జరగనున్న ఎల్లమ్మ సిద్ధోగానికి జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల శ్రీనివాస్ యాదవ్‌ను ఆదివారం గౌడ సంఘం నాయకులు ఆహ్వానించారు. గోపాలరావుపల్లె గౌడ సంఘం నాయకులు, కుల పెద్దలు, గ్రామస్తులు ఉన్నారు.

వినోద్‌కుమార్‌నే గెలిపించాలి



మాట్లాడుతున్న ఎంపీపీ శరత్‌రావు

ముస్తాబాద్: దుబ్బాక, ముస్తాబాద్ రహదారి విస్తరణ పనులకు గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత పనులను రద్దు చేసిందని ఎంపీపీ జనగామ శరత్‌రావు అన్నారు. మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీపీ మాట్లాడారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ ముస్తాబాద్ నుంచి మోహినికుంట వరకు ఉన్న రహదారిని విస్తరణకు రూ.22కోట్లు మంజూరు చేశారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రోడ్డు పనులను రద్దు చేసిందని, కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో ప్రజలు ఎలా ఓట్లు వేస్తారన్నారు. రైతులకు రూ.500 బోనస్ , రైతు భరోసా ఇప్పటికీ అందలేదన్నారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సురేందర్‌రావు, పట్టణాధ్యక్షుడు నర్సింహారెడ్డి, నాయకులు సర్వర్, చీటి వెంకటనర్సింగరావు, బత్తుల అంజయ్య, మల్లేశ్, స్వామి, మనోహర్, విశ్వనాథ్, రఘు, తదితరుల పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయంలో పూజలు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్ల గొల్లపల్లి హనుమాన్ ఆలయంలో ఆదివారం స్వామి వారికి చందనం పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చందనం పూజలకు పలుగ్రామాల నుంచి మాలధారులు పెద్దసంఖ్యలో తరలివచ్చి స్వామివారికి పూజలు చేశారు. అనంతరం భక్తులు, మాలధారులకు అన్నదానం చేశారు. మాజీ ఏఎంసీ చైర్మన్ కొండ రమేశ్‌గౌడ్, కృష్ణ, శ్రీధర్, ప్రభాకర్, మాలధారులు శ్రీనివాస్, సతీశ్, దేవేందర్, మహిళలు పాల్గొన్నారు.

పండ్లు, దుప్పట్లు పంపిణీ



వృద్ధులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేస్తున్న వ్యవసాయ కళాశాల విద్యార్థినులు

తంగళ్లపల్లి: ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్‌లో ఆదివారం బాబు జగ్జీవన్‌రాం వ్యవసాయ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో కలుపు నిర్మూలనపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం తంగళ్లపల్లి మండలం మండెపల్లి ప్రభుత్వ వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారులు అరుణ్ బాబు, భవ్యశ్రీ, వ్యవసాయ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల ప్రచారం

ఎల్లారెడ్డిపేట: దేశ భద్రత, అభివృద్ధి కోసం మూడోసారి మోదీని ప్రధాన మంత్రిని చేయాలని బీజేపీ జిల్లా కార్యదర్శి మద్దుల బుగ్గారెడ్డి అన్నారు. మండలంలోని పదిర, హరిదాస్‌నగర్ గ్రామాల్లో ఆదివారం బీజేపీ అభ్యర్థి బండి సంజయ్‌కుమార్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం చేశారు. ప్రధానిగా మోదీ దేశాన్ని అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధి చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలను వివరిస్తున్నామన్నారు. ఈ ఎన్నికల్లో సంజయ్ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నాయకులు చల్ల సత్యంరెడ్డి, రేపాక రామచంద్రారెడ్డి, పర్శరాములు, ఏలేందర్, మహేశ్, రవి తదితరులు పాల్గొన్నారు.

పుస్తెమెట్టెలు అందజేత

ముస్తాబాద్: మండలంలోని చీకోడుకు చెందిన పోతిరెడ్డి నారాయణ, బాల్‌లక్ష్మి దంపతుల కూతురు వివాహానికి ఎంపీపీ జనగామ శరత్‌రావు పుస్తె,మెట్టెలు, పట్టుచీరను ఆదివారం అందజేశారు. ముదిరాజ్ సంఘం తరఫున రూ.5వేలను నారాయణకు అందించారు. బీ ఆర్‌ఎస్వీ మండల అధ్యక్షుడు నవాజ్ రూ.3వేలు అందించారు. ఎంపీటీసీ పడిగె సవిత, నా యకులు అంజనేయులు, లక్ష్మణ్, లక్ష్మినర్సింహ, సాయిలు, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

జంక్షన్ సుందరీకరణకు మోక్షమెప్పుడో?

- కొదురుపాక సర్కిల్ వద్ద తరచూ ప్రమాదాలు
- జంక్షన్‌ను బ్లాక్ స్పాట్‌గా గుర్తించిన ఎస్పీ అఖిల్ మహాజన్
- రక్షణ చర్యలు చేపట్టకపోవడంతో ఇబ్బంది
- నంది విగ్రహం, వాటర్ ఫౌంటేయిన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు



కొదురుపాక జంక్షన్

బోయినపల్లి: కరీంనగర్ – సిరిసిల్ల ప్రధాన రహదారిలో మండలంలోని కొదురుపాక ఫోర్‌లేన్ రౌండ్ సర్కిల్ సుందరీకరణ పనులకు మోక్షం లభించడం లేదు. గతంలో ఫోర్‌లేన్ జంక్షన్‌లో యాభై ఫీట్లతో రౌండ్ బోర్డు సర్కిల్ ఇక్కడ ఏర్పాటు చేశారు. ఏళ్ల క్రితం శాభాష్‌పల్లి ఫోర్‌లేన్ బ్రిడ్జి నిర్మించినపుడు కొదురుపాక వరకు ఫోర్‌లేన్ రోడ్డు నిర్మించి రౌండ్ బోర్డు ఏర్పాటు చేశారు. అనంతరం రౌండ్ స ర్కిల్ చుట్టూ సుందరీకరణ పనులకు నిధులు లేకపోవడంతో పనులు నిలిచాయి. రౌండ్‌బోర్డు వద్ద ప్రమాదాలు జరుగుతుండటంతో ఈ జంక్షన్‌ను ఇటీవల ఎస్పీ అఖిల్ మహాజన్ బ్లాక్‌స్పాట్‌గా గుర్తించారు.

పలుసార్లు ప్రమాదాలు

కొదురుపాక రౌండ్‌బోర్డు సర్కిల్ పరిసరాలు అధ్వానంగా మారాయి. రోజూ సర్కిల్ రోడ్డులో కరీంనగర్, సిరిసిల్ల, బోయినపల్లి, కొదురుపాక నాలుగు వైపులా వాహనాలు వెళ్తుంటాయి. రౌండ్‌బోర్డు వద్ద సరైన రక్షణ చర్యలు లేకపోవడంతో ఎన్నోసార్లు ప్రమాదాలు జరిగాయి. ఒకవైపు రౌండ్ బోర్డు సేఫ్టీ వాల్ మొత్తం పోయింది. రౌండ్‌బోర్డు పరిసరాల్లో ఫోర్‌లేన్ రోడ్డు సైతం సరిగ్గా లేదని పలువురు వాహనదారులు తెలుపుతున్నారు.

బ్లాక్‌స్పాట్‌గా గుర్తించిన పోలీసులు

కొదురుపాక రౌండ్‌బోర్డు పరిసరాల్లో తరచూ ప్రమాదాలు జరగడంతో ఎస్పీ అఖిల్ మహాజన్ ఈ ఏరియాను ప్రమాదాలు జరిగే ప్రదేశం (బ్లాక్ స్పాట్)గా గుర్తించారు. ఎస్పీ ప్రత్యేకంగా చొరవ తీసుకొని రౌండ్ బోర్డు సర్కిల్ డయా వద్ద పోలీస్ పెట్రోలింగ్ వాహనం, పక్కన కానిస్టేబుల్ నిల్చున్న ఫొటోను ఏర్పాటు చేయించారు. వాహనదారుల హెడ్‌లైట్లు ఫొటోపై పడగానే రేడియం స్టిక్కర్లు మెరిసి వాహనదారులు నెమ్మదిగా వెళ్తారని పోలీసులు భావిస్తున్నారు. దీంతో ప్రమాదాలు తగ్గే అవకాశం ఉందని పోలీసులు పేర్కొంటున్నారు.

రూ.70లక్షలతో అంచనాలు..

రౌండ్‌బోర్డు సర్కిల్‌లో నంది విగ్రహంతో పాటు, వాటర్ ఫౌంటేయిన్, చుట్టూ వాల్‌తో డిజైన్ ఏర్పాటు చేసినట్లు ఆర్‌అండ్‌బీ అధికారులు తెలిపారు. డిజైన్ ప్రతిపాదనలు ఉన్నతాధికారులకు పంపే సమయంలో ఆర్‌అండ్‌బీ ఉన్నతాధికారి పదవి విరమణ పొందడంతో ప్రతిపాదనలు పంపలేదన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో ప్రతిపాదనలకు మోక్షం కలగడం లేదని తెలిసింది. సుమారు రూ.70 లక్షల అంచనాలతో సుందరీకణ పనులు చేపట్టేందుకు అధికారులు డిజైన్ రూపొందించినట్లు తెలిసింది. ఎన్నికల ముగిశాక అయినా కొదురుపాక రౌండ్ బోర్డు సుందరీకరణ పనులకు మోక్షం లభిస్తుందో లేదోనని పలువురు వాపోతున్నారు.

రక్షణ చర్యలు చేపట్టాలి



కొదురుపాక ఫోర్‌లేన్ జంక్షన్‌లో రౌండ్‌బోర్డు సర్కిల్ సుందరీకరణ పనులు చేపట్టేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. రౌండ్ బోర్డు పరిసరాల్లో ప్రమాదాల నివారణకు రక్షణ చర్యలు చేపట్టాలి. సర్కిల్ సుందరీకరణ పనులకు కావాల్సిన నిధులు మంజూరు చేయాలి.

– కత్తెరపాక కొండయ్య, బీఆర్‌ఎస్, మండల అధ్యక్షుడు

అవగాహన కల్పిస్తున్నాం



కొదురుపాక రౌండ్ బోర్డు జంక్షన్‌ను ఎస్పీ అఖిల్ మహాజన్ బ్లాక్ స్పాట్‌గా గుర్తించి ప్రత్యేక చొరవతో రేడియం స్టిక్కర్లతో పెట్రోలింగ్ వాహనం, పోలీస్ ఫొటో ఏర్పాటు చేయించారు. వాహనదారులు నెమ్మదిగా వెళ్లడంతో ప్రమాదాలు జరగవు. ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పిస్తున్నాం.

– దూలం పృథ్వీధర్ గౌడ్, ఎస్సై, బోయినపల్లి

ప్రతిపాదనలు పంపిస్తాం



రౌండ్‌బోర్డు జంక్షన్ పరిసరాల సుందరీకరణకు సంబంధించి డిజైన్‌ను అధికారులు రూపొందించారు. నిధుల మంజూరు అంచనాలకు సంబంధించిన ప్రతిపాదనలపై అధికారులకు పంపే సమయంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ప్రతిపాదనలు పంపిస్తాం.

– సతీశ్, ఆర్‌అండ్‌బీ, ఏఈ, బోయినపల్లి

అన్ని జిల్లాల్లో 'టెట్' నిర్వహించాలి



మాట్లాడుతున్న కంచర్ల రవిగౌడ్

సిరిసిల్లటౌన్: ప్రభుత్వం త్వరలో నిర్వహించే టెట్ పరీక్షను రాష్ట్రంలోని అన్నిజిల్లా కేంద్రాల్లో నిర్వహించాలని బీఆర్‌ఎస్వీ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర సర్కారు టెట్‌ను పరిమిత జిల్లాల్లో నిర్వహిస్తామనడం సబబు కాదన్నారు. అభ్యర్థులు, ఆర్థిక, దూరభారంతో ఇబ్బందులు పడుతారన్నారు. పరిమిత జిల్లా కేంద్రాల్లో పరీక్ష నిర్వహించడంతో అభ్యర్థులు ఎక్కువ సంఖ్యలో హాజరుకాకపోయే అవకాశాలున్నాయన్నారు. ప్రభుత్వం స్పందించి అన్ని జిల్లా కేంద్రాల్లో పరీక్షను నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కోడం వెంకటేశ్, దుమాల రవి, వసీం అక్రమ్, స్వామి, సమీ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన కాంగ్రెస్ నాయకులు



శ్రీధర్‌బాబును కలిసిన ఎల్లారెడ్డిపేట నాయకులు, వ్యాపారులు

ఎల్లారెడ్డిపేట: మంత్రి శ్రీధర్‌బాబు గంభీరావుపేట మండల కేంద్రానికి వెళ్తూ ఎల్లారెడ్డిపేటలో ఆగారు. ఈ సమయంలో మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ నేవూరి వెంకట్‌రెడ్డితోపాటు స్థానిక వ్యాపారులు బొమ్మకంటి భాస్కర్, బుస గంగాధర్, గంప మౌళి, మాజీ ఎంపీటీసీ ఒగ్గు బాలరాజు, గంట వెంకటేశ్, గడ్డం జితేందర్, గంట అంజాగౌడ్, గుర్రపు రాములు, వనం రమేశ్, గన్న మల్లారెడ్డి, పందిర్ల లింగంగౌడ్ కలిశారు.

కాంగ్రెస్‌లో చేరిక



బోయినపల్లి: బీఆర్‌ఎస్ చొప్పదండి నియోజకవర్గ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కొమ్మన బోయిన సువీన్‌మాదవ్ ఆదివారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం సువీన్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంపు

సిరిసిల్ల: జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల మైదానంలో సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంపు నిర్వహిస్తున్నారు. హైదరాబాద్ క్రికెట్ క్లబ్ (హెచ్‌సీసీ) ఆధ్వర్యంలో క్రికెట్ శిక్షణ ఇస్తున్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు ఈ శిక్షణకు హాజరవుతున్నారు. పిల్లలతో రన్నింగ్, నెట్ ప్రాక్టీస్ చేయిస్తూ క్రికెట్‌లో శిక్షణ ఇస్తున్నారు.

సంక్షిప్త వార్తలు

దళారులకు ధాన్యం విక్రయించొద్దు

ఎల్లారెడ్డిపేట: తడిసిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులు ధైర్యంగా ఉండాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య అన్నారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. వచ్చే వానాకాలం నుంచి రైతులకు రూ.500 బోనస్ ప్రభుత్వం అందిస్తుందన్నారు. ధాన్యాన్ని దళారులకు అమ్మవద్దన్నారు. సమావేశంలో మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, భూత శ్రీనివాస్, నాయకులు సుధాకర్ గౌడ్, బండారి బాల్‌రెడ్డి, మందాటి దేవేందర్‌యాదవ్, రాజు, రాములు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా సురేశ్‌నాయక్

ఎల్లారెడ్డిపేట: మండలంలోని బుగ్గరాజేశ్వర తండా బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా గుగులోతు సురేశ్‌నాయక్ ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికపత్రాన్ని జెడ్పీటీసీ చీటీ లక్ష్మణ్‌రావు అందజేశారు. కార్యదర్శిగా కైలాస్, సంయుక్త కార్యదర్శిగా ఆజ్మీరా రమేశ్, కోశాధికారిగా గుగులోతు మదన్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌రావు, పార్టీ మండల అధ్యక్షుడు వరుస కృష్ణహరి మాట్లాడారు. ఎంపీపీ పిల్లి రేణుక, మాజీసర్పంచ్ ఆజ్మీరా రజిత, నాయకులు పాల్గొన్నారు.

సభను విజయవంతం చేయాలి

గంభీరావుపేట: మాదిగలు ధర్మయుద్ధానికి సిద్ధం కావాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు మంగళి చంద్రమౌళి పిలుపునిచ్చారు. మాదిగలను ద్రోహం చేసిన బీఆర్‌ఎస్, కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈనెల 27న వేములవాడలో నిర్వహించే సభకు మందకృష్ణ మాదిగ రానున్నారని, జిల్లాలోని ప్రజలు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. నాయకులు శంకర్, తిరుపతి, పర్శరాములు, భరత్, రాజు, దేవరాజు, రాంచరణ్, ఎల్లయ్య, సంజీవ్, సాయి, బాబు, బాలరాజు, బాలనర్సు, భాను తదితరులు పాల్గొన్నారు.

యువత ఉపాధి మార్గం ఎంచుకోవాలి



హోటల్‌ను ప్రారంభిస్తున్న ఆది శ్రీనివాస్, తదితరులు

వేములవాడ: యువత ఉపాధి మార్గం ఎంచుకోవాలని ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని భీమేశ్వరవీధిలో చండిక విలాస్ లగ్జరీ బఫెట్ హోటల్‌ను ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, వైస్‌చైర్మన్ బింగి మహేశ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుడిసె సదానందం, సీనియర్ అడ్వకేట్ నేరెళ్ల తిరుమల్‌గౌడ్, నిర్వాహకులు నిఖిల్ ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

సిరిసిల్ల: పట్టణంలోని సాయినగర్, ఇందిరానగర్ ప్రాంతాల్లో సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెస్ అధికారులు ఆదివారం తెలిపారు. 11 కేవీ లైన్ మరమ్మతు పనులు, చెట్ల కొమ్మలు కొట్టే పనుల కారణంగా సోమవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

బీజేపీతోనే సుస్థిరపాలన

ముస్తాబాద్: బీజేపీతోనే కేంద్రంలో సుస్థిర పాలన సాధ్యమవుతుందని మాజీ వైస్‌ఎంపీపీ చిట్నేని శ్రీనివాస్‌రావు అన్నారు. మండలంలోని గూడెంలో ఆదివారం బీజేపీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎంపీగా మరోసారి బండి సంజయ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లకు ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. మాజీ సర్పంచ్ సరిత, రవి తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్‌షాపులపై పోలీసుల దాడులు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని అల్మాస్‌పూర్, రాజన్నపేట గ్రామాల్లో ఆదివారం రాత్రి బెల్ట్‌షాపులపై పోలీసులు దాడులు చేశారు. రెండు గ్రామాల్లో అనుమతులు లేకుండా మద్యం విక్రయిస్తున్నట్లు అందిన సమాచారంతో ఏఎస్సై కిషన్‌రావు ఆధ్వర్యంలో పోలీసులు సోదాలు చేశారు. ఇదిలా ఉండగా మండలంలోని నారాయణపూర్ శివారులో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ముగ్గురిపై డ్రంకెన్‌డ్రైవ్ కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై కిషన్‌రావు తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత

ముస్తాబాద్: నామాపూర్‌లో ఓ ఇంట్లో నిల్వ ఉన్న రేషన్ బియ్యాన్ని ఆదివారం పట్టుకున్నామని ఏఎస్సై వెంకటరమణ తెలిపారు. పక్కా సమాచారం మేరకు నామాపూర్‌లో వానరాశి దుర్గయ్య(49) ఇంట్లో తనిఖీలు చేయగా.. పీడీఎస్ బియ్యం నిల్వ ఉన్నట్లు గుర్తించామన్నారు. ప్రభుత్వం పేదల కోసం సరఫరా చేస్తున్న రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ ధరకు విక్రయించేందుకు దుర్గయ్య ఇంట్లో 7 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని నిల్వ చేశాడని తెలిపారు. బియ్యాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్సై పేర్కొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు



మొక్కులు చెల్లించుకుంటున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని దేవునిగుట్ట తండాలో శ్రీ జగదాంబదేవి, సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్‌ల విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పిల్లాజెల్లను చల్లంగా చూడాలని వేడుకున్నారు. టిస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య పూజలు చేశారు. జెడ్పీటీసీ చీటీ లక్ష్మణ్‌రావు, సెస్ డైరెక్టర్ కృష్ణహరి, సింగిల్‌విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, నాయకులు కొండ రమేశ్‌గౌడ్, మాజీ సర్పంచ్ ఆజ్మీరా మంజుల, పెంటయ్య, తండావాసులు కల్యాణ్, నాజీం, ప్రకాశ్, బొజ్జనాయక్, రవీందర్, రమేశ్, రాములు, కిషన్ తదితరులు మొక్కులు చెల్లించుకున్నారు.

కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి

ముస్తాబాద్: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సౌకర్యాలు కల్పించాలని బీజేపీ మండల అధ్యక్షుడు మెరుగు అంజాగౌడ్ డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో ఆదివారం ఆయన మాట్లాడారు. ఓవైపు అకాలవర్షాలతో ధాన్యం తడిసిపోతుంటే అధికారులు కనీసం టార్పాలిన్లు కూడా ఇవ్వలేదన్నారు. ఐకేపీ, ప్యాక్స్ కేంద్రాల్లో టార్పాలిన్లు లేక రైతులు అద్దెకు తీసుకుంటున్నారని, అదనంగా రైతులకు భారం పడుతోందన్నారు. కొనుగోళ్లలో ఆలస్యం జరగడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ప్రభుత్వం క్వింటాల్ ధాన్యానికి ఇస్తామన్న రూ.500 బోనస్ ఈ సీజన్ నుంచే అందించాలన్నారు. రూ. 2లక్షల రుణమాఫీ చేసి రైతులను ఆదుకోవాలన్నారు.



ఘనంగా పోచమ్మ బోనాలు

బోయినపల్లి: మండలంలోని తడగొండ గ్రామ గౌడసంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న ఎల్లమ్మ సిద్ధోగంలో భాగంగా ఆదివారం పోచమ్మ బోనాలు తీశారు. డప్పు చప్పుళ్ల మధ్య మహిళలు నెత్తిన బోనాలతో ఆలయానికి తరలివెళ్లారు. అనంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పించి పిల్లా పాపలను చల్లంగా చూడాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు పండాలని మొక్కులు చెల్లించారు. కార్యక్రమంలో గౌడసంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి సహకరించాలి

- విరాళాల సేకరణకు నిర్ణయం
- సమావేశమైన కులసంఘాల ప్రతినిధులు
- ఆలయ నిర్మాణ కమిటీ ఏర్పాటు
- గతంలోనే రూ.3 కోట్లు మంజూరు చేసిన టీటీడీ



సమావేశమైన కులసంఘాల ప్రతినిధులు

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని శ్రీవేణుగోపాల స్వామి ఆలయ పునర్నిర్మాణంలో గ్రామస్తులు భాగస్వాములు కావాలని ఆలయ నిర్మాణ కమిటీ నూతన చైర్మన్ సనుగుల ఈశ్వర్, సభ్యులు కోరారు. ఆలయ పునర్నిర్మాణం కోసం గ్రామంలోని 22 కులాలకు ప్రతినిధులు ఆదివారం సమావేశమయ్యారు. ఆలయ పునర్నిర్మాణానికి టీటీడీ తరఫున రూ.3కోట్లు గతంలోనే మంజూరయ్యాయి. అయితే గ్రామం నుంచి రూ.30లక్షల కంట్రిబ్యూషన్ చెల్లిస్తే ఆ నిధులు విడుదలవుతాయి. ఈ విషయమై కుల సంఘాల ప్రతినిధులు సమావేశమై నూతన కమిటీని ఎన్నుకున్నారు. నిర్మాణ పనులు ప్రారంభం కాగానే కంట్రిబ్యూషన్ నిధుల కోసం విరాళాలు సేకరించాలని నిర్ణయించారు. నూతన ఆలయ నిర్మాణ కమిటీ వైస్‌చైర్మన్‌గా ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పోతు ఆంజనేయులు, క్యాషియర్‌గా బొమ్మకంటి రవీందర్, ఆలయ ప్రచార కార్యదర్శిగా గన్న పద్మారెడ్డి, గౌరవ కమిటీ సభ్యులుగా నందికిషన్, సందుపట్ల లక్ష్మారె డ్డి, ఎనగందుల నర్సింలు, ప్రమోద్, రాములు, లింగంగౌడ్‌తోపాటు కార్యవర్గసభ్యులను ఎన్నుకున్నారు.

రూ.30లక్షలు కంట్రిబ్యూషన్ చెల్లిస్తా

శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ నిర్మాణానికి కంట్రిబ్యూషన్ నిధులు రూ.30లక్షలు తానే చెల్లిస్తానని ఆలయ కమిటీ వైస్‌చైర్మన్ గంట వెంకటేశ్‌గౌడ్ ప్రకటించారు. ఆలయ నిర్మాణం తర్వాత డబ్బులు వస్తే తీసుకుంటానని, లేదంటే దేవునికి ఇచ్చినట్లుగా భావిస్తానని పేర్కొన్నారు. గ్రామస్తులు ఆలయ కమిటీకి సహకరించాలని కోరారు.

అయ్యప్ప భక్తుల అన్నదానం



అన్నదానం చేస్తున్న అయ్యప్ప భక్తులు

వేములవాడ: అయ్యప్ప స్వామి జన్మనక్షత్రం సందర్భంగా అయ్యప్పస్వామి అన్నదాన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వేములవాడ రాజన్న ఆలయం ముందు ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రాచర్ల శ్రీనివాస్, విశ్వనాథుల శ్రీనివాస్, రేగూరి రాము, ఎలిమెల్ల రాజేశ్, తమ్మిశెట్టి అర్జున్, మునిష్, మ్యాన శ్రీనివాస్, రాజు, తదితరులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కోనరావుపేట: మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో 2001–02 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించారు. పాఠశాలలో చదివిన అప్పటి జ్ఞాపకాలను వారు నెమరువేసుకున్నారు. ఒకరికొకరు యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు.

కార్యవర్గం ఎన్నిక

సిరిసిల్లటౌన్: జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మంగళారపు రాజేందర్, ప్రధాన కార్యదర్శి వెల్డి గణేశ్, సహాయ కార్యదర్శి బొద్దుల రవి, కార్యవర్గ సభ్యుడు ఎండీ.ఖాదర్, గౌరవ అధ్యక్షుడిగా బియ్యంకార్ శ్రీనివాస్, అనిల్‌కుమార్ ఎన్నికయ్యారు.